

# సూర్య

www.suryaa.com

ఏలూరు జిల్లా పశ్చిమ గోదావరి జిల్లా

సోమవారం,29 సెప్టెంబర్ 2025

8 పేజీలు


# స్వదేశీ వస్తువులనే వాడాలి

- ప్రతి భారతీయుడు 'వోకల్ ఫర్ లోకల్' సంకల్పం స్వీకరించాలి
- కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ





**భీమవరం,మేజర్‌న్యూస్ :** ఆత్మనిర్భర్ భారత్ లక్ష్యా సాధనకు దేశాభివృద్ధి కోసం స్థానికంగా తయారయ్యే వస్తువులనే కొనుగోలు చేయాలనే ప్రధాని పిలుపుని ప్రతి ఒక్కరూ ఆచరించాలని కేంద్ర ఉక్కు భారీ పరిశ్రమలశాఖసహాయమంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ కోరారు.భీమవరంలో జిల్లా బిజెపి శాఖ ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక కేఎస్ ఫంక్షన్ హాల్ లో ప్రత్యేక స్క్రీన్ పైన గౌరవ ప్రధాని నరేంద్ర మోదీ 126వ మన్-కి-బాత్ కార్యక్రమాన్ని ప్రత్యేక ప్రసారం ద్వారా కేంద్రమంత్రి శ్రీనివాస వర్మ, జిల్లా బిజెపి నాయకులతో కలిసివీక్షించారు.మన్-కి-బాత్ స్ఫూర్తి తో, దేశాన్ని ముందుకు తీసుకెళ్లాలనే సంకల్పంతో ఆత్మ నిర్భర్ భారత్ స్వదేశీ సంకల్ప పత్రాన్ని కేంద్రమంత్రి శ్రీనివాస వర్మ ఇతర బిజెపి నాయకులు చదువుతూ ప్రతిజ్ఞ చేశారు.ఈసందర్భంగా కేంద్ర మంత్రి శ్రీనివాసవర్మమాట్లాడుతూ నిత్యజీవితంలో కేవలం స్వదేశీ వస్తువులనే ఉపయోగించాలని, మన దేశంలోని పర్యాటక ప్రాంతాలకు ప్రాధాన్యత ఇస్తూ వాటిని సందర్శిస్తామని ప్రతిజ్ఞ చేయడం జరిగిందని, ప్రతి భారతీయుడు ఈ సంకల్పాన్ని స్వీకరించి, దేశ పురోగతిలో భాగస్వామ్యం కావాలని ఆయన కోరారు. స్వదేశీ ఉత్పత్తులను ప్రోత్సహిస్తూ,

- తరువాయి 2లో..

## ప్రముఖ చార్టెడ్ అకౌంటెంట్ 'దాకారపు'

# రాజకీయ రంగ ప్రవేశం చేస్తారా?

## కూటమిలో చేరతారా? ప్రతిపక్షం వైపు చూస్తారా?

**ఏలూరు,ఉమ్మడి ప.గో.జిల్లాసూర్యబ్యూరో :** ఏలూరు జిల్లాలోని జంగారెడ్డిగూడెంకు చెందిన ప్రముఖ చార్టెడ్ అకౌంటెంట్, రొటేరియన్,సేవా తత్పరులు, యువ చైతన్యస్ఫూర్తి,తపస్ విద్యాసంస్థ వ్యవస్థాపకులు దాకారపు కృష్ణ రాజకీయ రంగ ప్రవేశం చేస్తారా? అనే చర్చ రాజకీయ వర్గాల్లో వినిపిస్తోంది. రాజకీయ రంగంలో చేరిమరింతగా ప్రజా సేవచేయాలని ఆయన అనుచరులు,అభిమానులు,కుల,మత రహితం గాయువకులు,ఆయన సామాజిక వర్గంలోని కొందరు పెద్దలు కోరుతున్నట్లు సమాచారం. ఆయన రాజకీయ రంగ ప్రవేశం చేస్తారా?లేక సేవా రంగంలోనే కొనసాగుతారా? ఒకవేళ రాజకీయ రంగ ప్రవేశం చేస్తే ఎప్పుడు?చేరితే అధికార కూటమిలో చేరతారా? ప్రతిపక్ష వైసిపి వైపు ఏమైనాచూస్తారా?అనే రకరకాల చర్చలు జంగారెడ్డిగూడెం ప్రాంతం లోని రాజకీయ వర్గాల్లో వినిపిస్తున్నాయి.ఇప్పటివరకుఆయన సామాజిక సేవా రంగంలో ఉండి, రోటరీ క్లబ్‌లో ఉన్నత స్థాయికి చేరి,అటు సొంత నిధులతో, ఇటు రోటరీ



నిధులతో లెక్కలేనన్ని సేవాకార్యక్రమాలు నిర్వహించారు. కరోనా కష్టకాలంలోప్రజలకువిశిష్టమైనసేవలు అందించారు. అయితే సామాజిక బాధ్యతగా ప్రజలకు ఇంకా పలు అభివృద్ధి కార్యక్రమాలు చేయాలని, జంగారెడ్డిగూడెంపట్టణాభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలనే రకరకాల ఆలోచనలు దాకారపు

- తరువాయి 2లో..

## జీఎస్టీతో తగ్గుతున్న అన్ని వస్తువుల ధరలు

- ఎంపీ పుట్టా మహేష్,
ఎమ్మెల్యే ధర్మరాజు, ఆప్కాబ్ చైర్మన్ 'గన్ని'



**ఉంగుటూరు,మేజర్‌న్యూస్ :** ఉంగుటూరు మండలం కైకరంలో సూపర్ 6, జీఎస్టీ 2.0 ప్రచార కార్యక్రమంలో ఎంపీ పుట్టా మహేష్ కుమార్ పాల్గొన్నారు. స్థానిక ప్రజలు, వ్యాపారస్థులతో మాట్లాడారు. గతంతో పోల్చితే అన్ని వస్తువులపై ధరలు తగ్గిన విషయాన్ని ప్రజలు గ్రహించాలని, పేదలు, వ్యాపారులు ఇద్దరికీ ప్రయోజనం కలిగేవిధంగా నాలుగు శ్లాబులను తొలగించి రెండు శ్లాబుల విధానాన్ని తీసుకురావడంతో ధరలు తగ్గి ప్రజలకు, కొనుగోళ్లు పెరిగి వ్యాపారులకు ప్రయోజనం కలుగుతుందన్నారు. 99 శాతం నిత్యావసర వస్తువులపై పన్నులు తగ్గాయని పాలు దగ్గరనుంచి,కార్ల వరకూ ధరలు తగ్గడంతో మధ్యతరగతి ప్రజలకు కూడా ఎంతో మేలు జరుగు తోందన్నారు పండుగల సమయంలో ప్రధాని నరేంద్ర మోదీ సంతోషం

- తరువాయి 2లో..

## ఆరా ఆసుపత్రిని ప్రారంభించిన మంత్రి

## పార్థసారథి,ఎంపి మహేష్,ఎమ్మెల్యే చంటి





**ఏలూరు,మేజర్‌న్యూస్:** స్థానిక రామచంద్రరావుపేటలోని నూతనంగా ఏర్పాటుచేసిన చిన్నపిల్లలు, చర్మ వ్యాధులు ఆసుపత్రి 'ఆరా'క్లినిక్‌ను ఆదివారం సాయంత్రం రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి ప్రారంభించారు. వైద్యరంగంలో ఎప్పటికప్పుడు వస్తున్న నూతన ఆవిష్కరణలను అందిపుచ్చుకుని రోగులకు మెరుగైన సేవలందించాలని మంత్రి ఆసుపత్రి వైద్యులు డా.కొలుసు కళ్యాణ్,డా.దివ్య లకు మంత్రి సూచనలు చేశారు.

- తరువాయి 2లో..

## స్వదేశీ పరిశ్రమల పెంపుదలే

## అమెరికా అధిక సుంకాలకు సమాధానం

- ఎమ్మెల్యే డాక్టర్ పి.వి.పార్థసారథి



**ఏలూరు,మేజర్‌న్యూస్ :** అమెరికా భారతదేశంపై విధిస్తున్న అధిక సుంకాల నేపథ్యంలో స్వదేశీ పరిశ్రమలను అభివృద్ధి పరచి, దేశాన్ని బలోపేతం చేయడానికి ప్రధాని నరేంద్ర మోడీ కృషి చేస్తున్నారని ఆదోని ఎమ్మెల్యే డాక్టర్ పి.వి. పార్థసారథి అన్నారు.స్థానిక బిజెపి కార్యాలయంలో

- తరువాయి 2లో..

## కళ్ళు ఆరోగ్యంగా ఉంటే ప్రపంచం చూడగలం

- అమరావతి కంటి ఆసుపత్రి
ప్రారంభించిన మంత్రి 'నిమ్మల'




**పాలకొల్లు,మేజర్ న్యూస్:** ఏ మనిషైనా కళ్ళు ఆరోగ్యంగా ఉంటేనే ప్రపంచంను చూడగలడని మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు.పాలకొల్లులో ఆదివారం అమరావతి కంటి ఆసుపత్రి ని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అన్ని అవయవాలులో కన్నుకు అత్యధిక ప్రాధాన్యత ఉందని చెప్పారు. అటువంటి కంటికి వైద్యం కోసం ఆధునిక వైద్యం కోసం పెద్ద నగరాలకు వెళ్లేవారని ఇప్పుడు వెళ్ళకుండా పాలకొల్లులోనే ఆధునికసౌకర్యాలు ఉండటం హర్షనీయం అన్నారు. మాజీ మంత్రి పీతల సుజాత మాట్లాడుతూ పాలకొల్లు ఆధునిక వైద్య సౌకర్యాలు వలన పరిసర మండలాల ప్రజలకు ఎంతో

- తరువాయి 2లో..

# మస్తాన్ మన్యం కాలనీలో శ్రీ కనకదుర్గ ఆలయ పునః ప్రతిష్ఠ





- అమ్మ వారిని దర్శించుకున్న ఆర్టీసీ జోనల్ చైర్మన్ అప్పల నాయుడు దంపతులు

ఏలూరు,మేజర్ న్యూస్ : స్థానిక 5వ డివిజన్ మస్తాన్ మన్యం కాలనీలో వేంచేసియున్న శ్రీ కనకదుర్గ అమ్మవారి ఆలయంలో ఆలయ పునః ప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమం ఆదివారం శాస్త్రోక్తంగా అతి వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏపీఎస్ఆర్టీసీ విజయ వాడ జోనల్ చైర్మన్ ,నియోజకవర్గ జనసేన ఇన్చార్జి రెడ్డి అప్పలనాయుడు ,సతీమణి రెడ్డి అనురాధ దంపతులు, నగరపాలక సంస్థ కో ఆప్షన్ సభ్యులు ఎస్ఎంఆర్ పెదబాబు హాజరై అమ్మవారిని దర్శిం చుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కమిటీ సభ్యుల పర్యవేక్షణలో వేద పండితులు ఆలయ ప్రాంగణంలో నిత్య హోమాలు, యజ్ఞాలు అనంతరం బలిహరణ నిర్వహించారు. ఉదయం నుండే అమ్మవారికి రకరకాల పండ్ల రసము లతో, పంచామృతాలతో, సుగంధ ద్రవ్యాలతో అభిషేక కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం మహిళా భక్తులచే లక్ష కుంకు మార్చన పూజను నిర్వహించారు. కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సారథ్యంలో ప్రధాని నరేంద్ర మోదీ సహకారంతో రాష్ట్రం అభివృద్ధి పథంలో మరింత ముందుకు సాగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు రెడ్డి గౌరీ శంకర్ దంపతులు, ఆలయ ప్రెసిడెంట్ చల్ల నటరాజు, వైస్ ప్రెసిడెంట్ బత్తుల నరేంద్ర, సెక్రెటరీ నెల్లూరు మురళి, జాయింట్ సెక్రెటరీ నెల్లూరు రామచంద్ర, కోశాధికారి చల్ల జగదీష్ ,కమిటీ సభ్యులు భారీ సంఖ్యలో భక్తులు,భవానీలు పాల్గొన్నారు.

# శ్రీ మహా చండి దేవిగా కనకదుర్గమ్మ అమ్మవారు



ఏలూరు,మేజర్ న్యూస్ : స్థానిక కొత్తపేట 12 పంపుల సెంటర్ కొలువై ఉన్న శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారి ఆలయ ప్రాంగణంలో ఆదివారం ఆలయ కమిటీ సభ్యులు ,దేవాదాయ ధర్మాదాయ శాఖ కార్య నిర్వహణ అధికారిని రీనా మాధురి వారి సంయుక్త ఆధ్వర్యంలో దసరా మహోత్సవంలో భాగంగా ఏడవ రోజు శ్రీ మహా చండి దేవి అలంకరణతో దర్శనం ఇచ్చారు. ఈ సందర్భంగా ఈఓ రీనా మాధురి మాట్లాడుతూ ఈ అవతారంలో అమ్మవారిని దర్శించి పూజించడం వలన ఆరోగ్యము, ఆయుష్షు లభిస్తుందని అన్నారు.ఆలయ కమిటీ సభ్యులు అమ్మ వారిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారి సంకీర్తనలతో, భజనలతో, నామస్మరణతో ఆలయ ప్రాంగణమంతా మారు మ్రోగింది.

అమ్మవారికి,ఆలయానికి వివిధ రకముల పుష్పాలతో విద్యుత్ దీపాలతో అలంకరణ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి,మొక్కులు తీర్చుకున్నారు. ఆలయ ప్రధాన అర్చకులు తునికి పాటి సాయి శర్మ భక్తులచే అష్టోత్తర శతనామ పూజలు పూజలను నిర్వహించి తీర్థ ప్రసాదాలను వితరణ చేశారు.

## కళ్ళు ఆరోగ్యంగా ఉంటే ప్రపంచం చూడగలం

మొదటిపేజి తరువాయి

లాభం అన్నారు. ఛాంబర్ అధ్యక్షులు కారుమూరి నరసింహారావు మాట్లాడుతూ కొత్తగా వస్తున్న ఆధునిక ఆసుపత్రులు సామాన్య ప్రజలను దృష్టిలో పెట్టుకుని వైద్యం చేయాలని అన్నారు. రైల్వే కమిటీ సభ్యులు జక్కంపూడి కుమార్ మాట్లాడుతూ కొన్ని రకాల ట్రీట్మెంట్ లకు 10వేల నుంచి రూ.1లక్ష వరకు ఫీజు చేస్తున్నారని దీనిపై వివరణ ఇవ్వాలని కోరారు. నాణ్యమైన వైద్య సౌకర్యాలు తక్కువ ధరకు వస్తే ఆసుపత్రి తక్కువ సమయంలోనే అభివృద్ధి చెందుతుందన్నారు. ఇంకా వైసీపీ నేత యడ్ల తాతాజీ జడ్పిటిసి సభ్యులు నడపన గోవిందరాజులు, ఛాంబర్ కార్యదర్శి కటారి నాగేంద్ర కుమార్, ఛాంబర్స్ కళాశాల సెక్రటరీ కె.వి సీతారామరాజు, నన్నేటి పుష్పరాజు, తులా రామలింగేశ్వర రావు, తదితరులు మాట్లాడారు. ఆసుపత్రి యాజమాన్యం తరుపున డాక్టర్ నాగెళ్ళ వేణు డా. శైలజ, స్వాగతం పలికారు.

# జీఎస్టీతో తగ్గుతున్న అన్ని వస్తువుల ధరలు

మొదటిపేజి తరువాయి

కలిగించే నిర్ణయం తీసుకున్నారన్నారు. రాష్ట్ర ఖజానాకు నష్టం కలిగినా సామాన్యులకు ప్రయోజనం కలగాలనే ఉద్దేశంతో జీఎస్టీ సంస్కరణలకు సీఎం చంద్రబాబు మద్దతిచ్చిన విషయాన్ని ఎంపీ గుర్తు చేశారు. కొత్తగా తీసుకొచ్చిన జీఎస్టీ సంస్కరణల వల్ల ప్రతి కుటుంబానికి 15వేలు వరకూ డబ్బు ఆదా అవుతుందని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ వివరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు, ఆప్కాబ్ చైర్మన్ గన్ని వీరాంజనేయులు పాల్గొన్నారు.

# పోరంబోకు భూములలో పట్టాలు మంజూరుకు ప్రతిపాదనలు



భీమవరం,మేజర్ న్యూస్ : అభ్యంతరంలేని పోరంబోకు భూములలో ప్రభుత్వ నిబంధనల మేరకు పట్టాలు మంజూరుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి సంబంధిత అధికారులు ఆదేశించారు ఆదివారం భీమవరం మండలం గొల్లవాని తిప్ప గ్రామంలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి సంబంధిత శాఖల అధికారులతో కలిసి అభ్యంతరాలు లేని పోరంబోకు భూముల వివరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా అభ్యంతరాలు లేని ప్రభుత్వ పోరంబోకు స్థలాలలో ఇల్లు నిర్మించుకొని నివాసాలు ఉంటున్న వారి వివరాలను అడిగి తెలుసుకున్నారు. లబ్ధిదారులతో స్వయంగా మాట్లాడి ఇంటి పన్ను, కరెంటు బిల్లు, రసీదులను పరిశీలించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం విడుదల చేసిన జీవో ఎంఎస్ నెంబర్ 30 ప్రకారం 2019 ముందు ఇల్లు నిర్మించుకుని నివాసములు ఉంటున్న వారు అందరికీ ఇళ్ల పట్టాలు ఇచ్చేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. లబ్ధిదారులు ఇంకను ఎవరైనా ఉంటే వివరాలు సేకరించి ప్రతిపాదనలను పంపాలని జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంలో ఆర్డీవో కె.ప్రవీణ్ కుమార్ రెడ్డి, తహసిల్దార్ రావి రాంబాబు, మండల సర్వేయర్, వీఆర్వో, సిబ్బంది, తదితరులు ఉన్నారు.

# స్వదేశీ వస్తువులనే వాడాలి

మొదటిపేజి తరువాయి

ప్రజలందరూ 'వోకల్ ఫర్ లోకల్' ధోరణితో ముందుకెళ్లాలని, చిన్న చిన్న మార్పులు పెద్దదిగా మారతాయని ప్రధాని నరేంద్ర మోడీఇచ్చిన పిలుపు ప్రతిఒక్కరూ పాటిం చాలని మంత్రి వర్మ కోరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీజేపీ అధికార ప్రతినిధి ముళ్ళపూడి రేణుక, బిజెపి రాష్ట్ర కార్యదర్శి బోగిరెడ్డి ఆదిలక్ష్మి, బిజెపి నర్సాపురం పార్లమెంట్ కన్వీనర్ పేరిచర్ల సుభాష్ రాజు, జిల్లా అధ్యక్షురాలు అయినంపూడి శ్రీదేవి, మాజీ అధ్యక్షులు నార్ని తాతాజీ, జిల్లా ప్రధాన కార్యదర్శులు తోట గంగరాజు, కలిదిండి వినోద్ వర్మ పెద్ద సంఖ్యలో బిజెపి కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## ప్రముఖ చార్టెడ్ అకౌంటెంట్ 'దాకారపు' రాజకీయ రంగ ప్రవేశం చేస్తారా?

మొదటిపేజి తరువాయి

కృష్ణ చేస్తున్నట్టు సమాచారం.ఇప్పటికీఆయనరాజకీయరంగ ప్రవేశం పై స్పష్టత లేనప్పటికీ ఆయన అభిమానులు, అనుచరులు రాజకీయ పార్టీలో చేరి,కూటమిలో భాగస్వామ్యం పొంది,ప్రజలకు మరింత విస్తృతమైన సేవలు అందించాలని కోరుతున్నారని సమాచారం. ఎంపీ పుట్టా మహేష్ కుమార్, ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ సహకారంతో కూటమి ప్రభుత్వం ద్వారా ప్రజలకుమరింతమెరుగైనసేవలు అందించా లని వారు ఆయనను కోరుతున్నారని తెలిసింది.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, యువ నేత, మంత్రి నారా లోకేష్, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సారథ్యంలోని కూటమి ప్రభుత్వంలో చేరి భాగస్వామ్యం కావాలని పలువురు దాకారపు కృష్ణను కోరుతున్నారని వినికిడి. గతంలోనే ప్రతిపక్ష వైసిపి నేతల నుండి వచ్చిన ఆహ్వానాన్ని తిరస్కరించినట్టు కూడా ఆయన అనుచరులు ఒకరు పేర్కొన్నారు. మొత్తం మీద దాకారపు కృష్ణ రాజకీయ ప్రవేశం చేస్తారా? చేస్తే ఎప్పుడు? అనే చర్చ జంగారెడ్డిగూడెం ప్రాంతాల్లో కొంతకాలంగా కొనసాగుతూనే ఉంది.

## ఆరా ఆసుపత్రిని ప్రారంభించిన మంత్రి పార్థసారధి,ఎంపి మహేష్,ఎమ్మెల్యే చంటి

మొదటిపేజి తరువాయి

అదే సమయంలో ఆసుపత్రికి వచ్చే పేదరోగులపట్ల సానుకూల దృక్పథంతో చికిత్స అందించాలని వైద్య వృత్తికి వన్నె తెచ్చే విధంగా వైద్య సేవలందించి మంచి పేరు తెచ్చుకోవాలని మంత్రి పార్థసారధి ఆకాంక్షించారు. కార్యక్రమంలో రిటైర్డ్ ఐ.ఏఎస్., అధికారి బి.ఉదయలక్ష్మి, రిటైర్డ్ ఐ.పి .ఎస్. అధికారిబి.వి. రమణ కుమార్, యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ మహేష్ యాదవ్, ప్రభృతులు పాల్గొన్నారు.**ఎంపి పుట్టా మహేష్ కుమార్చే ప్రారంభం-** రామచంద్రరావు పేట నందు నూతన ంగా ఏరాటు చేసిన ఆరా క్లినిక్ హాస్పిటల్ ను ప్రారంభించిన ఎంపి సభ్యులు పుట్టా మహేష్ కుమార్, శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణయ్య (చంటి).ఈ కార్యక్రమంలో ఇయుడిఏ చైర్మన్ పెద్దిబోయిన శివప్రసాద్, ఏఎమ్సి చైర్మన్ మామిళ్ళపల్లి పార్థసారధి, క్లస్టర్ ఇంచార్జ్ ఆర్ఎన్ఆర్ నాగేశ్వరరావు పాల్గొన్నారు.

## స్వదేశీ పరిశ్రమల పెంపుదలే అమెరికా అధిక సుంకాలకు సమాధానం

మొదటిపేజి తరువాయి

ఆదివారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మహాకవి, సంఘసంస్కర్త, సాహితీవేత్త గుర్రం జాషువా జయంతి సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా సభలు నిర్వహిస్తున్నామని తెలిపారు. జాషువా సేవలను కుల పరంగా చూడకుండా, ఆయన సాహిత్యాన్ని తిరిగి పరిచయం చేయడం సంతోషకరమని పేర్కొన్నారు. రాష్ట్రం ఏర్పడిన 11 ఏళ్లలో రాష్ట్రానికి ప్రతి సంవత్సరం కేంద్ర ప్రభుత్వం నిధులు కేటాయిస్తోందని, కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్ర పథకాలకు ప్రధాని నరేంద్ర మోడీ ఆశీస్సులు లభిస్తున్నాయని ఎమ్మెల్యే పార్థసారథి అన్నారు. బీజేపీ బలోపేతం కోసం ప్రతి జిల్లాలో ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతున్నామని, రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటికే 25 లక్షల మంది పార్టీ సభ్యులుగా ఉన్నారని తెలిపారు. మండల, గ్రామ స్థాయిల్లో పార్టీ మరింత బలపడుతోందని ఆయన అన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు గారపాటి సీతారామాంజనేయ చౌదరి,జిల్లా అధ్యక్షులు విక్రమ్ కిషోర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు శరణాల మాలతి రాణి తదితరులు పాల్గొన్నారు.

# 126వ మన్ కీ బాత్‌కు గొప్ప ఆదరణ



పెంటపాడు,మేజర్ న్యూస్ : పెంటపాడు మండలం కే పెంటపాడు గ్రామంలో హై స్కూల్ వద్ద 126వ మన్ కీ బాత్ ఎపిసోడ్‌ను మండల అధ్యక్షుడు ఇమ్మంది శీను ఆధ్వర్యంలో సుమారు వందమంది కార్యకర్తలు గ్రామ ప్రజలు వీక్షించారు. బిజెపి తాడేపల్లిగూడెం ఇంచార్జ్ ఈతకోట భీమాశంకరరావు (తాతాజీ), జిల్లా ప్రధాన కార్యదర్శి దత్తు ప్రసాద్, రాష్ట్ర కార్యవర్గం సభ్యుడు పివి రాఘవులు, గ్రామ ప్రెసిడెంట్ సత్యనారాయణ, పట్టణ అధ్యక్షులు దువ్వా శ్రీను, అయినం బాలకృష్ణ , రామగాని సత్యనారాయణ, ఉపాధ్యక్షురలు వాడపాటి రవి నారాయణ, పెంటపాడు జనరల్ సెక్రెటరీ ఆరాధ్యుల అంజి, గిరీష్ రెడ్డి, పసుపులేటి అమ్మిరాజు పట్టణ జనరల్ సెక్రెటరీ గరగా ప్రసాద్, పెంటపాడు మండలం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. ఈతకోట తాతాజీ మాట్లాడుతూ మన్ కీ బాత్ ద్వారా దేశంలో జరుగుతున్న పథకాలు వాటి వివరాలు ప్రజల ఈతి బాధలు తెలుసుకోవడం వాటి పరిష్కారానికి చొరవ చూపడం జరుగుతుందని ప్రజలందరూ చైతన్యవంతులై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు.

## శ్రీ కోదండ రామాలయంలో లక్ష బిల్వార్చన



**జంగారెడ్డి గూడెం,మేజర్‌న్యూస్:** జంగారెడ్డిగూడెం పట్టణంలోని రామ చంద్రపురంలో దేవి శరన్నవరాత్రుల సందర్భంగా శ్రీ కోదండ రామాలయంలో ఆదివారం ఏడవ రోజు అమ్మవారిని ఈ మహా చండీ దేవి అవతారంలో అలంకరించి లక్ష బిల్వార్చన పూజా కార్యక్రమాల్ని శ్రీ కోదండ రామాలయ అభివృద్ధి కమిటీ నిర్వహించింది.

– శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారికి నైవేద్యం –నవరాత్రుల సందర్భంగా శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారు శ్రీ చండీ దేవి అలంకరణతో భక్తులకు దర్శనం ఇచ్చారు. అమ్మవారికి 108 మంది మహిళలు కుంకుమ పూజలు నిర్వహించారు. ఈ మహోత్సవంలో భాగంగా 1,116 మంది మహిళలు అమ్మవారి ఉత్సవ విగ్రహానికి 516 నైవేద్యాలు సమర్పించారని ఉత్సవ కమిటీ చైర్మన్ టీవీ ఎ.రామ తారకం తెలిపారు.

## నూజివీడులో ఘనంగా ప్రారంభమైన ఎగ్జిబిషన్



**నూజివీడు,మేజర్ న్యూస్ :** నూజివీడు పట్టణంలో ఉత్స వాలలో భాగంగా ప్రతి సంవత్సరం నిర్వహించి ఎగ్జిబిషన్ను నిర్వా హకులు శనివారం నాడు నూజివీడు పట్టణ ప్రముఖులచే రిబ్బన్ కట్ చేయించి ప్రారంభించారు.. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ ఈసారి ఎగ్జిబిషన్లో కాశ్మీర్ అందాలను చూపించే విధంగా ఎంట్రీ సెట్ ను వేసామని అలాగే వినోదాన్ని పంచడానికి జెయింట్ వీల్ కొలంబస్ బ్రేక్ డాన్స్ తదితర వినోదాన్ని పంచడానికి అనేక రకాల పిల్లలను పెద్దలను అలరింపచేసేలా అలాగే ఎన్నో రకాల ఫుల్ స్టాల్స్ తో ప్రారంభించడం జరిగిందని తెలిపారు.. నూజివీడు ఎగ్జిబిషన్ ను నూజివీడు పట్టణ కౌన్సిలర్లు యార్లగడ్డ ప్రసాద్, చెరుకూరి దుర్గాప్రసాద్, నూజివీడు పట్టణ టీడీపీ అధ్యక్షులు మల్లిశెట్టి జగదీష్ , టిడిపి నాయకులు విజయ్, మండా శీను తదితరులు ప్రారంభించారు.

## విశ్వకవి సామ్రాట్ గుర్రం జాషువా



ఏలూరు,మేజర్ న్యూస్ :ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా గ్రంథాలయ సంస్థ, జిల్లాకేంద్ర గ్రంథాలయంలో ఆధునిక కవితాపితామహులు, కవి కోకిల, కవితా విశారద, కవిదిగ్గజ, నవయుగకవి చక్రవర్తి,పద్మ భూషణ్ గుర్రం జాషువా 130వ జయంతిని ఆదివారం ఘనంగా నిర్వహించారు.

సెట్ వెల్ సీఈవో కె.ప్రభాకర్ ముఖ్య అతిథిగా పాల్గొని గుర్రం జాషువా చిత్రపటంనకు పూలమాలవేసి నివాళులర్పించారు.మానవతస్వచంధ సేవాసంస్థ అభివృద్ధి కమిటీ అధ్యక్షులుమేతర అజయ్ బాబు మాట్లాడుతూ ఆధునిక తెలుగు కవులలో విశ్వకవి సామ్రాట్‌గా గొప్పస్థానం పేరు పొందిన వారిలోగుర్రం జాషువా ఘనులు,ప్రసిద్ధులు.అన్నారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛంద సేవా సంస్థల అధ్యక్షులు, సామాజిక కార్యకర్తలు, పి.తంబి, డోమినిక్, రెడ్డిబాబు, గణేష్, నరసింహారావు, మిల్టన్, వి.టి సందీప్ కుమార్, ,జిల్లా కేంద్ర గ్రంథాలయం సిబ్బంది, విద్యార్థులు, పాఠకులు, తదితరులు పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులకు కె.ప్రభాకర్ గ్రంథాలయాలు విజ్ఞాన నిలయాలుతరచు గ్రంథాలయానికి వచ్చి విజ్ఞాన వంతులుకావాలని అవగాహన కల్పిస్తూవిలువైన సూచనలుతెలియజేశారు.

## పిల్లలకు ఎక్కువ స్వేచ్ఛ ఇవ్వడంతో చెడు మార్గం వైపు వెళ్ళే ప్రమాదం



**బుట్టాయిగూడెం,మేజర్ న్యూస్ :** యవ్వనం చాలా ప్రాముఖ్యమైనదని, పిల్లలకు ఎక్కువ స్వేచ్ఛ ఇవ్వడంతో చెడు మార్గం వైపు దృష్టి మళ్ళే అవకాశం ఉందని టీచర్ బట్టు సుమతి తెలిపారు. స్థానిక సెయింట్ మార్క్ లూథరన్ దేవాలయంలో యవ్వనస్తుల ఆదివారం పండుగను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి మానుకొండ బన్నీ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా యువతను ఉద్దేశించి సుమతి మాట్లాడుతూ తల్లిదండ్రులు పిల్లలకు ఎక్కువ స్వేచ్ఛ ఇవ్వటంతో వారి దృష్టి చెడు మార్గం వైపు వెళ్ళిపోయె ప్రమాదం ఉందని మంచి మార్గంలో నడవలేకపోతున్నారని పేర్కొన్నారు.

యవ్వన కాలములో దేవునికి సమయం కేటాయించాలని తెలిపారు.అనంతరం భారీ కేకును కట్ చేశారు.ఈ కార్యక్రమంలో సంఘ కాపరి ఎం.ఆమెన్,సంఘ డెలికేట్ కాశీ విమల కుమారి, ఫార్మా డెలిగేట్ ఊబా సూర్య ప్రకాశరావు, గుర్రం సత్యనారాయణ, మధు సుందర బాబు కట్టా (నాని),కాశి రాఖీ,కాశీ తిలక్, గంధం బున్ని, బట్టుటోని, బేతంపూడి శ్యామ్, నున్న రమేష్, నున్న రాజు, కోడూరి రేవంత్, తలారి జాన్ చరణ్, దౌలూరి ప్రసాద్, సురేష్, పెడపెట్ల దుర్గాప్రసాద్, కొండం ఆనంద్, గుర్రం సాగర్ తదితరులు ఉన్నారు.

## మానవత సెంట్రల్ కమిటీ కన్వీనర్ త్రిపుర రమేష్‌కు సత్కారం



**జంగారెడ్డిగూడెం,మేజర్‌న్యూస్ :** మండలంలోని గుర్వాయి గూడెంలో మానవత కమ్యూనిటీ హాలు నందు అధ్యక్షులు అల్లూరి రామకృష్ణ అధ్యక్షతన నెలవారి సమావేశం ఆదివారం జరిగింది. జంగారెడ్డిగూడెం మండలంలో 600 మంది సభ్యత్వాలు చేయగా,అందులో 225 సభ్యత్వాలు చేసినందులకు సెంట్రల్ కమిటీ కన్వీనర్ త్రిపుర రమేష్ ను మానవత అధ్యక్షులు అల్లూరి రామకృష్ణ ఘనంగా సన్మానించి, జ్ఞాపికను అందజేశారు. వినీత కుమార్తె చిన్నారి శాన్వికి గుండె ఆపరేషన్ నిమిత్తం మానవత సంస్థతరఫున రూ.3వేలు, అల్లూరి రామకృష్ణ రూ.2వేలు, మానవత సేవతత్పరులు రూ.5,300 మొత్తం రూ.10వేల300లు సహాయం చేశారు.ఈ కార్యక్రమంలో సెక్రెటరీ టి.మధు కుమార్,కోశాధికారి ఇమ్మంది మాధవ రావు,ఆకుల ధర్మరాజు, దల్లి రామాంజనేయరెడ్డి, పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే డాక్టర్ బాబ్జికి సిపిఎం నేతల పరామర్శ



**పాలకొల్లు, మేజర్ న్యూస్ :** మాజీ ఎమ్మెల్యే డాక్టర్ బాబ్జిని జిల్లా సిపిఎం నేతలు ఆదివారం కలిశారు. ఇటీవల డా.బాబ్జి కుమారుడు డా అంజిబాబు గుండెపోటుతో మృతి చెందారు. డా.అంజిబాబు మృతి పట్ల వారు సానుభూతి వ్యక్తం చేశారు.ఆయన చిత్రపటానికి పూలదండ వేసి జోహార్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బి.బలరాం, జిల్లా ప్రధాన కార్యదర్శి జేఎన్వి గోపాలన్, మాజీ ఎమ్మెల్యే దిగుపాటి రాజగోపాల్, చల్లా సోమేశ్వరరావు, టి కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## మద్దిలో హనుమద్ హోమం



**జంగారెడ్డిగూడెం,మేజర్‌న్యూస్ :** జంగారెడ్డిగూడెం మండలం గుర్వాయిగూడెం శ్రీ మద్ది ఆంజనేయ స్వామి ఆలయంలో ఆదివారం హనుమద్ హోమాన్ని అర్చకులు, వేద పండితులు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈరోజు సెలవు దినంకావడంతో అధిక సంఖ్యలో భక్తులు,భవాని దీక్షదారులు స్వామి వారిని దర్శించుకొని,హోమ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఏర్పాట్లను కార్యనిర్వాహణ అధికారిణి ఆర్.వి చందన పర్యవేక్షించారు.

## ఎన్‌జిడిఎస్‌ఎ నూతన కార్యవర్గాల ఎన్నిక

**జంగారెడ్డిగూడెం,మేజర్‌న్యూస్ :** ఏపీ నాన్ గెజిటేడ్,గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఏపీ (ఎన్జీడిఎస్) జంగారెడ్డిగూడెం యూనిట్ ఎన్నికలు స్థానిక మండల ప్రజాపరిషత్ కార్యాలయం సమావేశ మందిరంలో జరిగాయి. అధ్యక్షులుగా వై.సురేష్ ,కార్యదర్శి ఎ.హనుమంతు,కోశాధికారి దాగం వేణుగోపాల్ చారి ఎన్నికయ్యారు. అసోసియేట్ ప్రెసిడెంట్ శ్రీనివాస రావు,వైస్ ప్రెసిడెంట్ బి.శిరీష,ఎస్ కె. ఇబ్రహీం,ఎ.కృష్ణమోహన్, జాయింట్ సెక్రెటరీగా నిరీక్షణ కుమారి,కె.పద్మావతి,వీరభద్రరావు, పి.విజయ లక్ష్మి ఎన్నికయ్యారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన జంగారెడ్డిగూడెం యూనిట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు చోడిగిరి శ్రీనివాసరావు అభినందించారు.

# ఇచ్చిన మాట నిలబెట్టుకుంటున్న కూటమి ప్రభుత్వం





**– ఉంగుటూరు నియోజకవర్గంలో ఎంపీ పుట్టా మహేష్ పర్యటన**

**భీమడోలు / ఉంగుటూరు,మేజర్ న్యూస్ :** హామీ ఇచ్చిన మేరకు ఏడాది లోపే రోడ్లు నిర్మించామని, కూటమి ప్రభుత్వ చిత్తశుద్ధికి ఇది నిదర్శనం అని ఎంపీ పుట్టా మహేష్‌కుమార్‌అన్నారు.ఆదివారంఉదయం ఉంగుటూరు నియోజకవర్గంలో పర్యటించిన ఎంపీపలురోడ్లకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు నిర్వహించారు.

ముందుగా గుండుగొలను బీసీ కాలనీలో రూ: 70 లక్షలతో బీసీ కాలనీ 1వ రోడ్డు నుండి 16వ రోడ్డు నిర్మించే సీసీ రోడ్డుకు, రూ:45 లక్షలతో నిర్మించే బిటి రోడ్డుకు శంకుస్థాపన చేసిన ఎంపీ,అనంతరం కైకరంలో రూ:95.5 లక్షలతో నిర్మించే డ్రెయిన్లు, సీసీ రోడ్స్ కు శంకుస్థాపన చేశారు. అనంతరం చిన్న నింద్రకొలనులో రూ:కోటి రూపాయలతో నిర్మించిన రోడ్డు ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే ధర్మరాజు, ఆప్కాబ్ చైర్మన్ గన్ని వీరాంజనేయులు, జడ్పీ ఛైర్ పర్సన్ గంట పద్మశ్రీ ప్రసాద్ తో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా చిన్న నింద్రకొలను లో స్థానిక ప్రజలతో ఎంపీ కాసేపు ముచ్చటించారు. గత ప్రభుత్వంలో రోడ్లు పూర్తిగా నిర్లక్ష్యం చేయగా, కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత నిధుల కొరత ఉన్నా, రోడ్లకు ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. అంతకు ముందు ఉంగుటూరు వెళుతూ పి.కన్నాపురం రైల్వే గేట్ వద్ద ఆగిన ఎంపీకి గ్రామస్థులు స్వాగతం పలికారు. కన్నాపురంతో పాటు పలు గ్రామాల ప్రజలకు రాకపోకలకు ఇబ్బందిగా ఉన్న రైల్వే గేటు వద్ద ఆర్వోబీ నిర్మించాలని కోరుతూ వినతిపత్రం ఇచ్చారు. రైల్వే అధికారులను పంపి సర్వే చేయించి ఆర్వోబీ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటానని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ హామీ ఇచ్చారు. ఉదయం ఉంగుటూరు బయలుదేరిన ఎంపీ ముందుగా ఏలూరు ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్యతో కలిసి ఏలూరు పట్టణంలోని ఆర్ఆర్ పేటలో 'ఆరాక్లినిక్' హాస్పిటల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలోపాల్గొన్నారు.

## సబ్ జైలు తనఖీ చేసిన ఉమ్మడి జిల్లాల ప్రధాన న్యాయమూర్తి శ్రీదేవి



**నర్సాపురం, మేజర్ న్యూస్ :** స్థానిక స్టీమర్ రోడ్‌లోని ఉప కారాగారాన్ని ఉమ్మడి జిల్లాల ప్రధాన న్యాయమూర్తి, చైర్మన్ శ్రీదేవి ఆదివారంఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా న్యాయమూర్తి, నిందితుల కేసు వివరాలు, వారికి అందిస్తున్న ఆహార పదార్థాలు, మంచినీటి సౌకర్యాలు, అనారోగ్యంగా ఉన్న వారికి అందించే వైద్య సదుపాయాలు ,ముద్దాయిలను అడిగి తెలుసుకున్నారు. జైల్ ప్రాంగణంలో ఉన్న ఉచిత న్యాయ సహాయ కేంద్రాన్ని అవసరమైన వారు ఉపయోగించుకోవాలని తెలిపారు. శిక్ష పడిన ముద్దాయిలు ఉచిత న్యాయ సహాయం పొంది అప్పీల్ కి వెళ్ళే అవకాశం ఉందని తెలిపారు. వంటశాల పరిశుభ్రతను,ఆహార పదార్థాలు రుచికరంగా ఉన్నాయని జైల్ సిబ్బందిని అభినందించారు. ప్రతీరోజు ఇదే విధంగా ఉంచాలని సూచించారు.జిల్లా జడ్జితో పాటు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.రత్న ప్రసాద్ కూడా పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఉప కారాగారం పర్యవేక్షణాధికారి టి. అప్పారావు, జైల్ సిబ్బంది, ప్యానల్ న్యాయవాదులు కె . శిరీష, కె. చిట్టి పద్మజ, పి .ఎల్.వి శ్యామ్ కుమార్ పాల్గొన్నారు.

## శ్రీ మహా చండీ దేవి అలంకరణలో కుంకుళ్ళమ్మ



**ద్వారకాతిరుమల, మేజర్ న్యూస్:** దేవి శరన్నవరాత్రి ఉత్సవములు వైభవముగా కొనసాగుతున్నాయి. చిన్న వెంకన్న ఆలయానికి ఉపాలయమైన శ్రీ కుంకుళ్ళమ్మ అమ్మవారి ఆలయంలో ఆదివారం ఉదయం ఆలయ పూజారి బైరువ స్వామి ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక కుంకుమ అర్చనలు నిర్వహించారు.

శ్రీ చండీ మహాదేవి అలంకరణలో అమ్మవారు భక్తులకు దర్శన భాగ్యాన్ని కల్పించారు. వేకువ జాము నుండి మహిళలు పూజలు నిర్వహించుకుని అనంతరం తీర్థప్రసాదాలు స్వీకరించారు.ఆలయ ముందు భాగం నందు ఏర్పాటు చేసిన వేదికపై సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

# నేడు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ



**– మండల, డివిజనల్, మున్సిపల్ స్థాయిలకు విస్తరణ**

**ఏలూరు,మేజర్‌న్యూస్ :** ప్రజాఫిర్యాదుల పరిష్కారాన్ని మరింత వేగవంతంగా, ప్రజల దృష్టికి మరింత చేరువ చేయడం లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ సేవలను విస్తరించింది. 29వ తేదీ సోమవారం మండల,డివిజనల్,మున్సిపల్ స్థాయిల్లో నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి తెలిపారు. అదేవిధంగా జిల్లా స్థాయిలో కలెక్టరేట్ గోదావరి సమావేశం మందిరంలో 29వ తేదీ ఉదయం 10గంటల నుంచి యధావిధిగా పిజిఆర్ఎస్ కార్యక్రమం నిర్వహించ బడుతున్నారు. ఇప్పటివరకు జిల్లా స్థాయిలో అమలవుతున్న ఫిర్యాదుల స్వీకరణ వ్యవస్థను ప్రభుత్వం ఇప్పుడు వికేంద్రీకరించింది. ఇది ద్వారా ప్రజలు తమ ఫిర్యాదులను సమీప మండల కార్యాలయాల్లో, డివిజనల్ కార్యాలయాల్లో, లేదా మున్సిపల్ కార్యాలయాల్లో నేరుగా సమర్పించుకోవచ్చు. ఇంటి నుంచే ఆన్‌లైన్ ద్వారా ఫిర్యాదు చేసేందుకు, ప్రభుత్వంఅందించిన అధికారిక వెబ్‌సైట్: https://meekosam. ap.gov.in ఫిర్యాదు నమోదు, ఫిర్యాదుల స్థితి తదితర సమాచారం తెలుసుకోవాలంటే,1100 టోల్‌ఫ్రీ నంబర్‌కు కాల్ చేయవచ్చు.ఈ వ్యవస్థ వల్ల ప్రజల సమస్యలు తక్షణమే సంబంధిత అధికారులకు చేరి, సమయానుకూలంగా పరిష్కారమవుతాయని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు గుర్తించి పూర్తి స్థాయిలో ఉపయోగించుకోవాలని ఆమె కోరారు.

## ఓకల్ ఫర్ లోకల్ ఉద్యమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

**– బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు గారపాటి సీతారామాంజనేయ చౌదరి**



**లింగపాలెం,మేజర్ న్యూస్ :** ఆత్మనిర్భర్ భారత్ కోసం స్వదేశీ వస్తువుల వినియోగం పెంచాలనే ప్రధాని మోడీ పిలుపును ప్రతి ఒక్కరు ఆచరించారని బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు గారపాటి సీతారామాంజనేయ చౌదరి కోరారు. ప్రధాని నరేంద్ర మోడీ 126వ మన్ కి బాత్ కార్యక్రమాన్ని లింగపాలెం మండలం ధర్మాజీ గూడెం గ్రామంలోని బీజేపీ జిల్లా కార్యదర్శి కుర్రా సుబ్బారావు నివాసంలో స్థానిక బిజెపి నాయకులతో కలిసి గారపాటి చౌదరి ఆదివారం వీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోని యువతకు,స్వదేశీ వ్యవస్థలకు,సంస్కృతి, ప్రగతి,సేవలకు సంబంధించి కీలక సందేశాన్ని ప్రధాని మోడీ ఇచ్చారని, ముఖ్యంగా స్వచ్ఛంద సేవా కార్యకలాపాల ద్వారా దేశాభిమానం ఉద్ధరించుకోవాలని,ఖాదీ వస్తువులను కొనుగోలు చేయాలనే ప్రధాని పిలుపును ప్రతి ఒక్కరూ ఆచరించవలసిన అవసరం ఉందన్నారు. భారతదేశం 'ఆత్మనిర్భర్ భారత్' దిశగా మన్ కీ బాత్ కార్యక్రమం అందరికీ స్ఫూర్తి ఇస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఏలూరు పార్లమెంట్ కన్వీనర్ కే.కృష్ణ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## మన్ కీ బాత్ ప్రత్యక్ష ప్రసారాన్ని తిలకించిన ఎమ్మెల్యే బాలరాజు



**జీలుగుమిల్లి,మేజర్ న్యూస్ :** ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మన్ కీ బాత్ ప్రత్యక్ష ప్రసారాన్ని తిలకించిన ఎమ్మెల్యే చిర్రి బాలరాజు. ఆదివారం బీజేపీ నాయకులు,కార్యకర్తలతో కలిసి ఆయన నివాసంలో ప్రత్యక్ష ప్రసారం వీక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మాట్లాడుతూ దేశం ముందుకు సాగడానికి ప్రధాని మోదీ తీసుకుంటున్న నిర్ణయాలు ప్రతి ఒక్కరికి ప్రేరణగా నిలుస్తున్నాయి అన్నారు. మన్ కీ బాత్ కేవలం ప్రసార కార్యక్రమం మాత్రమే కాదని ప్రజలతో నేరుగా ఆలోచనలు పంచుకునే వేదిక అని పర్యావరణ పరిరక్షణ, మహిళా సాధికారత, స్వచ్ఛ భారత్, యువతకు అవకాశాలు కల్పించడం వంటి అంశాలపై ప్రధాని ఇచ్చే సందేశాలు ప్రతి ఒక్కరిని ప్రేరేపిస్తున్నాయి అని తెలిపారు.గ్రామీణాభివృద్ధి సాంకేతికత వినియోగం గిరిజన సంక్షేమం వంటి అంశాలకు మోదీ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని ఎమ్మెల్యే బాలరాజు అన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ బొరగం వెంకటలక్ష్మి,జిల్లా నాయకులు కరిబెండి నాగరాజు, కే.ఎల్ ప్రసాద్, చాటాతి ప్రసాద్, జీలుగుమిల్లి మండల అధ్యక్షులు గుడ్ల రాంబాబు,కక్కిరాల మురళి తదితరులు పాల్గొన్నారు.

## ఎల్బీ చర్లలో కనకదుర్గమ్మ అమ్మవారికి కుంకుమ పూజలు



**నరసాపురం రూరల్, మేజర్ న్యూస్ :** మండ లంలోని లింగనబోయిన చర్ల గ్రామంలో వేంచేసి యున్న శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారి ఆలయంలో దసరా ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఉత్సవాలలో భాగంగా అమ్మవారికి ఆదివారం చండి యాగం, రుద్రాభిషేకం, పాలాభిషేకం, కుంకుమ పూజలు నిర్వహించారు. చుట్టుపక్కల గ్రామాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చి అమ్మవారికి ప్రత్యేక కుంకుమ పూజలు చేశారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాట్లు పర్య వేక్షించారు.

# వైభవంగా మేయర్ నూర్జహాన్ పెదబాబు జన్మదిన వేడుకలు







**ఏలూరు,మేజర్ న్యూస్:** నగరపాలక సంస్థ మేయర్ షేక్ నూర్జహాన్ పెదబాబు పుట్టినరోజు వేడుకలు వైభవంగా జరిగాయి. స్థానిక పవర్ పేట మేయర్ క్యాంప్ కార్యాలయంలో జరిగిన కేక్ కటింగ్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శాసన సభ్యులు బడేటి రాధాకృష్ణయ్య(చంటి) హాజరై కేక్ కట్ చేసి మేయర్ నూర్జహాన్ పెదబాబుకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఆర్టీసీ రీజనల్ చైర్మన్ రెడ్డి అప్పలనాయుడు,ఈడా చైర్మన్ పెద్ద బోయిన శివప్రసాద్, ఏఎంసి చైర్మన్మామిళ్ళపల్లి పార్థసారథి, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు చల్ల ప్రసాద్,బెల్లంకొండ కిషోర్,నగర టీడీపీ అధ్యక్షులుచోడే వెంకటరత్నం,కార్యదర్శి రెడ్డి నాగరాజు, డిప్యూటీ మేయర్లు పప్పు ఉమామహేశ్వరరావు, వందనాల దుర్గాభవాని శ్రీనివాసరావు, పలువురు కార్పొరేటర్లు,కో-ఆప్షన్ సభ్యులు తదితరులు హాజరై పూల బొకేలు ఇచ్చి మేయర్ నూర్జహాన్ పెదబాబుకు శుభాకాంక్షలు తెలియ జేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య మాట్లాడుతూ మేయర్ నూర్జహాన్ ఇటువంటి పుట్టిన రోజులు మరెన్నో జరుపు కోవాలని ఆకాంక్షించారు.తెలుగుదేశం పార్టీ క్లస్టర్ ఇంచార్జీలు,డివిజన్ ఇన్చార్జిలు, కో-క్లస్టరు ఇంచార్జీలు,మాజీ కార్పొరేటర్లు,తెలుగుదేశం పార్టీ వివిధ విభాగాలకు సంబంధించిన రాష్ట్రస్థాయి, జిల్లాస్థాయి,నియోజకవర్గస్థాయి నాయకులు.వివిధ విభాగాలకు సంబంధించిన అనుబంధ సంఘాల నాయకులు,జనసేన నాయకులు,బిజెపి నాయకులు, మహిళలు పెద్ద సంఖ్యలో హాజరవడంతో కిక్కిరిసిన అభిమానుల మధ్య ఆనందోత్సాహాలు కేరింతలమధ్యకేక్కటింగ్ కార్యక్రమంఉత్సాహంగా జరిగింది. కార్యక్రమం కార్యకర్తలు, అభిమానులు ఆనందోత్సాహాలతో జరగడంతో నగరపాలక సంస్థ మేయర్ షేక్ నూర్జహాన్ పెదబాబు ఆనందానికి అవధులు లేవు .మేయర్ నూర్జహాన్-ఎస్ఎంఆర్ పెదబాబు దంపతులు తొలుత పవర్ పేట వాసు దేవాలయం అనంతరం శివాలయంలో పూజా కార్యక్రమాలు నిర్వహించారు.అక్కడనుండి మోటార్ సైకిల్ ర్యాలీగా బయలుదేరి మున్సిపల్ కార్యాలయం వద్దకు చేరుకున్నారు. అక్కడ అభిమానులు ఏర్పాటు చేసిన ఫ్రూట్స్ గజమాలను స్వీకరించారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ ఏ. భాను ప్రతాప్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కేక్ కటింగ్ కార్యక్రమంలో పాల్గొన్నారు. మున్సిపల్ శానిటేషన్ సిబ్బంది, ఇంజనీరింగ్ సెక్షన్ సిబ్బంది, మున్సిపల్ ఆఫీస్ అటెండర్లు, డ్రైవర్లు,మున్సిపల్ స్కూల్స్ స్వీపర్లు, అంగన్వాడి టీచర్లు,ఆయాలు ఆశా వర్కర్లు,క్లాప్ వెహికల్ డ్రైవర్లు, మొదలుగు 3 వేల మందికి నగర పాలక సంస్థ మేయర్ షేక్ నూర్జహాన్ ఎస్ఎంఆర్ పెదబాబు దంపతులు వారు సొంత ఖర్చుతో కొనుగోలు చేసిన నూతన వస్త్రాలను స్వయంగా వారి చేతులతో అందరికీ అందజేశారు. మేయర్ నూర్జహాన్ పుట్టినరోజు సందర్భంగాఎస్ఎంఆర్ ఫాలోవర్స్, అభిమానులు పవర్ పేటలోని ఎస్ఎంఆర్ భవన్లో ఏర్పాటుచేసిన మెడికల్ క్యాంపును మేయర్ నూర్జహాన్ పెదబాబుతొలుత ప్రారంభించారు .

# నేటి నుండి ప్రజలకు అందుబాటులో 'దేశం' నేత నాయుడు



**నర్సాపురం,మేజర్న్యూస్ :** తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, కొవ్వలి ఫౌండేషన్ చైర్మన్ కొవ్వలి యతిరాజా రామ్మోహన్ నాయుడు సోమవారం నుండి పట్టణంలోని ఆయన నివాసంలో అందుబాటులో ఉండనున్నారు. గత నెల 15న ఉద్యోగరీత్యా ఆయన అమెరికా వెళ్లారు. ఆదివారం రాత్రికి నరసాపురం చేరుకుంటారు. రెండు వారాలపాటు ఇక్కడే ఉండి అనేక శుభకార్యాల్లో పాల్గొంటారు.
పార్టీ శ్రేణులతో సమావేశం అవుతారు. కూటమి ప్రభుత్వంద్వారా నిర్వహించే కార్యక్రమాల్లో పాల్గొంటారని నాయుడు వ్యక్తిగత కార్యదర్శి సంకు భాస్కర నాయుడు తెలిపారు.

# సమ సమాజ నిర్మాణానికి గుర్రం జాషువా కృషి





**– కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ**

**భీమవరం,మేజర్ న్యూస్ :** కుల, మత అసమానతలు లేని సమ సమాజ నిర్మాణం కోసం తన కలంతో పోరాటం చేసిన మహాకవి గుర్రం జాషువా అని కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమలశాఖ సహాయమంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ అన్నారు. గుర్రం జాషువా 130వ జయంతిని పురస్కరించుకుని పశ్చిమగోదావరి జిల్లా బిజెపి ఆధ్వర్యంలో ఆదివారం భీమవరం కె.ఎస్.రాజు ఫంక్షన్ హాల్లో ఘనంగా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కేంద్రమంత్రి శ్రీనివాస వర్మ హాజరై గుర్రం జాషువా చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి శ్రీనివాస వర్మ మాట్లాడుతూ భారతీయ జనతాపార్టీ కేవలం రాజకీయ లబ్ధి కోసం, అధికారమే లక్ష్యంగా పనిచేయడం లేదని స్పష్టం చేశారు.అంటరానివాడు అని హేళన చేసినా ఎంతో పట్టుదలతో దేశంలో ప్రముఖ కవిగా గుర్రం జాషువా ఎదిగారని, సమాజంలో మార్పు కోసం ఆయన కవిత్వాన్ని ఒక కత్తిగా ఉపయోగించి ఎన్నో కథలను, కవిత్వాలను రాశారని తెలిపారు. ఈ సందర్భంగా, ఎస్.సిహెచ్.బి.ఆర్.ఎం. రిటైర్డ్ హెడ్మాస్టర్ కలిగొట్ల గోపాల శర్మ,ఏ ఆర్ కే ఆర్ మున్సిపల్ హైస్కూల్ తెలుగు పండిట్ వేల్పుల నాగేశ్వరరావు, నాటక కళాకారులు జువ్వాది దాశరధి శ్రీనివాస్ లను కేంద్రమంత్రి శ్రీనివాస వర్మ ఘనంగా సత్కరించారు. అనంతరం భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ముద్రించిన కవి కోకిల గుర్రం జాషువా జీవిత విశేషాలతో కూడిన పుస్తకాన్ని కేంద్రమంత్రి శ్రీనివాస్ వర్మ బిజెపి నాయకులతో కలిసి ఆవిష్కరించారు. అంతకుముందు ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన ఒక పెద్ద స్క్రీన్ పైన జాషువా జీవితాన్ని తెలిపే లఘు చిత్రాన్ని ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీజేపీ అధికార ప్రతినిధి ముళ్ళపూడి రేణుక,బిజెపి రాష్ట్ర కార్యదర్శి బోగిరెడ్డి ఆదిలక్ష్మి, బిజెపి నర్సాపురం పార్లమెంట్ కన్వీనర్ పేరిచర్ల సుభాష్ రాజు,జిల్లా అధ్యక్షురాలు అయినంపూడి శ్రీదేవి, మాజీ అధ్యక్షులు నాని తాతాజీ, జిల్లా ప్రధాన కార్యదర్శులు తోట గంగరాజు, కలిదిండి వినోద్ వర్మ తోపాటు పెద్ద సంఖ్యలో బిజెపి కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## బతుకమ్మ ఆడిన యువతులు, మహిళలు



**టి.నర్సాపురం, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని గండిగూడెం గ్రామంలో మహిళలు, యువతులు ప్రకృతి పండుగ తీరొక్క పూలతో అందంగా అలంకరించిన బతుకమ్మలతో ప్రధాన కూడలిలో బతుకమ్మ ఆట ఆడారు.పెద్ద ఎత్తున మహిళలు. యువతులు, చిన్నారులు ఈ వేడుకల్లో పాల్గొన్నారు. ఒకనాడు తెలంగాణకే పరిమితమైన బతుకమ్మ వేడుకలు నేడు ఆంధ్రాలో కూడా విస్తరించడం, ప్రజలు కూడా బతుకమ్మ వేడుకలకు ప్రాధాన్యత ఇవ్వడంతో గ్రామ గ్రామాన ప్రజలు బతుకమ్మ వేడుకలు జరుపుకుంటున్నారు.

## మహాలక్ష్మి అమ్మవారిగా వాసవిమాత

**– వాసవి మాతను దర్శించుకున్న విప్ బొలిశెట్టి ,మాజీ డిప్యూటీ సిఎం కొట్టు**





**తాడేపల్లిగూడెం,మేజర్ న్యూస్ :** తాడేపల్లిగూడెం ఏలూరు రోడ్ లో వేంచేసి ఉన్న శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి పంచాయతన క్షేత్రంలో వాసవి మాత మహాలక్ష్మి గా విశేషాలంకారంలో, ఉత్సవ మూర్తిగా పృథివి దేవిగా భక్తుల కు దర్శనమిచ్చారు. ఉదయం నుండి విశేష పూజలో భాగంగా ఆదివారం బాను సప్తమి సందర్భంగా భూప్రస్తారా చతుర ద్వారా సూర్య యంత్రం వేసి పూజ అత్యంత వైభవంగా నిర్వహించారు. మధ్యాహ్నం సుమారు 50 మంది మహిళలతో లలితా పారాయణం నిర్వహించారు. అనంతరం నక్షత్ర జపహోమ ములు అష్టోత్తర శతకమల హోమములు, నీరాజనం మంత్రపుష్పం,చతుర్వేద స్వస్తి దర్బారు సేవ తీర్థ ప్రసాద వినియోగం చేయడం జరిగింది. శాసన సభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్, పైబోయిన రఘు, పాలూరి వెంకటేశ్వరరావు, వర్తనపల్లి కాశి జనసేన నాయకులు మాజీ ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ, చెన్నా జనార్ధన్ రావు, ధర్మరాజు పలువురు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు వాసవి మాత దర్శనం చేసుకొని పూజలు చేశారు. ముంబై ఇన్కమ్ టాక్స్ కమిషనర్ రామకృష్ణ ఆలయానికి విచ్చేసినారు. వారందరికీ పూర్ణ కుంభం తో స్వాగతం పలికి విశేష పూజలు నిర్వహించి, వేద పండితుల ఆశీర్వాదం ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో గౌరవాధ్యక్షులు మారం వెంకటేశ్వరరావు, అధ్యక్షులు కొర్లేపర శ్రీరామచంద్రమూర్తి, ప్రధాన కార్యదర్శి నున్న బాలత్రిపుర సుందర రావు, కోశాధికారి భోగవిల్లి రమేష్, ఉత్సవ కమిటీ అధ్యక్షులు వబిలిశెట్టి నటరాజు, ఆలయ కార్యదర్శులు ఆలపాటి సత్యనారాయణ, ఆలపాటి కృష్ణకుమార్ పూర్వాధ్యక్షులు గ్రంధి సత్యనారాయణ, పలువురు డైరెక్టర్లు కార్యవర్గ సభ్యులు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## వేగవరంలో అమ్మవారికి బోనాలు సమర్పణ



**జంగారెడ్డిగూడెం,మేజర్న్యూస్:** మండలంలోని వేగవరంలో ఆదివారం దసరా శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా అమ్మవారికి బోనాలు సమర్పించే కార్యక్రమం కన్నుల పండుగగా నిర్వహించారు. సుమారు 130 మందికి పైగా మహిళలు బోనాలు ఎత్తుకొని మంగళ వాయిద్యాల మధ్య అమ్మవారికి సమర్పించారు.భక్తులకు అసౌకర్యాలు తలెత్తకుండా ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

# గుండెపోటుతో రిటైర్డ్ ఎస్ఐ కేతా వెంకట సత్యనారాయణ మృతి



**-యలమంచిలి,మేజర్ న్యూస్:** ఏఆర్‌లో ఎస్సైగా పనిచేస్తూ స్వచ్ఛంద విరమణ పొందిన మండలంలోని చించినాడ గ్రామానికి చెందిన కేతా వెంకట సత్యనారాయణ (సత్తిపండు) (57) శనివారం గుండె పోటుతో మృతి చెందారు.ఆయనకు భార్య ప్రమీల, కుమార్తె భార్గవి, కుమారుడు వెంకట అజయ్ (కానిస్టేబుల్) ఉన్నారు.వీరి కుటుంబం ఉద్యోగరీత్యా పాలకోడేరు మండలం విస్సా కోడేరు గ్రామంలో స్థిరపడ్డారు. వెంకట సత్యనారాయణ స్వయంగా చించినాడ సిపిఎం సీనియర్ నేత మాజీ గ్రామ సర్పంచ్ మాజీ సొసైటీ అధ్యక్షులు కేతా సూర్యరావు తమ్ముడు నాగేశ్వరరావు కుమారుడు, వెంకట సత్యనారాయణ చిన్నతనంలోనే వారి తల్లిదండ్రులతో కలిసి 1977 - 80 మధ్యకాలంలో చించినాడ గ్రామంలో పేద వర్గానికి,భూస్వామి వర్గానికి జరిగిన సమరశీల పోరాటంలో ప్రత్యక్షంగా పాల్గొన్నారు. అనంతరం ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం నాయకునిగా బాధ్యతలు నిర్వహిస్తూ ఉద్యోగ ప్రయత్నంలో భాగంగా కానిస్టేబుల్‌గా ఉద్యోగం పొంది అంచెలంచలుగా ఎదిగి అప్పటి మంత్రులు కొత్తపల్లి సుబ్బారాయుడు,దాసరి నారాయణరావు దగ్గర సుదీర్ఘకాలం పాటు గన్ మెన్ గా విధులు నిర్వ హించారు. అనంతరం ఏఆర్ లో ఎస్సైగా పనిచేస్తూ కొంతకాలం కిందట స్వచ్ఛందంగా ఉద్యోగ విరమణ పొందారు. సత్యనారాయణ చదువుకునే వయసులో వాలీబాల్, కబడ్డీ క్రీడాకారునిగా జిల్లాలోనే మంచి గుర్తింపు పొందిన సత్తిపండు చాలామందికి సుపరిచితుడు ఈ నేపథ్యంలో ఆయన మృతి చెందడంతో చించినాడ గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి.

– ప్రముఖుల సంతాపం –రిటైర్డ్ ఎస్సై కేతా వెంకట సత్యనారాయణ మృతి పై సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బి బలరాం, సిపిఎం రాష్ట్ర నాయకులు మంతెన సీతారాం, సిపిఎం జిల్లా కార్యదర్శి జె ఎన్ వి గోపాలన్, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కౌరు పెద్దిరాజు, కే తా గోపాలం, మాజీ ఎమ్మెల్యే దిగుపాటి రాజగోపాల్, మండల కార్యదర్శి కానేటి బాలరాజు తదితరులు సంతాప సానుభూతిని తెలిపారు.

## సరిపల్లిలో 6.50 లక్షలతో అమ్మవారికి అలంకరణ



**నరసాపురం రూరల్, మేజర్ న్యూస్ :** మండలంలోని సరిపల్లి గ్రామంలో ఆంజనేయ స్వామి ఆలయం వద్ద దసరా ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఏడవ రోజు ఆదివారం అమ్మవారిని రూ. 6.50లక్షల విలువైన 100,200 కరెన్సీ నోట్లతో అద్భుతంగా అలంకరించారు. అమ్మవారి ప్రత్యేక దర్శనాన్ని ఆస్వాదించడానికి తెల్లవారుజాము నుంచే భక్తులు క్యూ కట్టారు. ఆలయ కమిటీ , గ్రామస్తులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు.

## నేడు మున్సిపల్ సర్వసభ్య సమావేశం



**జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్ :** జంగారెడ్డిగూడెం పురపాలక సంఘం సాధారణ సర్వసభ్య సమావేశం ఈనెల 29వ తేదీ సోమవారం ఉదయం 11 గంటలకు కార్యాలయ సమావేశ మందిరంలో మున్సిపల్ చైర్ పర్సన్ బత్తిన లక్ష్మి అధ్యక్షతన జరుగుతోందని కమిషనర్ కె.వెంకట రమణ సభ్యులకు తెలిపారు.

## సామాజిక బాధ్యతే మానవత లక్ష్యం




**పెనుమంట్ర,మేజర్‌న్యూస్ :** మానవత నెలవారీ సమావేశానికి ముఖ్యఅతిథిగాభూపతి రవీంద్ర రాజు విచ్చేసారు,ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఇంక్విలాబ్ జిందాబాద్ నినాదాలు చేస్తూ భగత్ సింగ్ త్యాగం,ధైర్యం ఆదర్శంగా తీసుకోవాలి, సమసమాజ నిర్మాణానికి యువత ముందుకు రావాలి అని అన్నారు. రెండవ ముఖ్య అతిథి రుద్ర రాజు యువరాజు మాట్లాడుతూ సామాజిక బాధ్యతే మానవత అన్నారు.

అధ్యక్షులు శిరం విశ్వనాథం ఆధ్వర్యంలో భగత్ సింగ్ చిత్రపటానికి పుష్పమాల అలంకరించడం జరిగింది.

చైర్మన్ కడలి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు సామాజిక బాధ్యత అన్నారు, జిల్లా మెంబర్ కొత్త సత్యనారాయణమూర్తి, ఆత్మీయ కమిటీ చైర్మన్ చిర్ల శ్రీనివాస్ రెడ్డి తమ సందేశాన్ని అందించారు.

ఈ కార్యక్రమంలో సెక్రెటరీ బండి ప్రసాద్, చదువులు వెంకట నరేంద్ర,పడాల జగన్నాథ్ రెడ్డి,కోనాల నర్సిరెడ్డి,కడలి వెంకటేశ్వరరావు,చిర్ల వంశీ రెడ్డి, దొంగ జయ దుర్గారావు, పడాల రామచంద్ర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## శాకంబరీ దేవిగా విశ్వ దుర్గేశ్వరి మాత





**– అమ్మవారిని దర్శించుకున్న భవన నిర్మాణ కార్మికుల బోర్డు చైర్మన్ బాబ్జి**

**తాడేపల్లిగూడెం, మేజర్‌న్యూస్ :** తాడేపల్లిగూడెం 17వ వార్డులోని విశ్వదుర్గేశ్వరి పేటలో గల విశ్వదుర్గేశ్వరీ సమేత ఆనంద్ ఈశ్వర స్వామి దేవాలయంలో 32వ వార్షికోత్సవ దసరా ఉత్సవాలు వైభవ విధంగా జరుగుతున్నాయి. రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి గొర్రెల శ్రీధర్ వారి కమిటీ వారి నేతృత్వంలో సుమారు 6 టన్నుల కూరగాయలతో ఆకుకూరలతో ఆలయాన్ని అందంగా అలంకరించారు.గుమ్మడికాయలతో దుర్గా హెూమం, లక్ష కుంకుమార్చనలు, లలితా పారాయణం నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు భవానీలు మాతలు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. రాష్ట్ర భవన నిర్మాణ మరియు ఇతర నిర్మాణ కార్మికుల బోర్డు చైర్మన్ వలవల బాబ్జి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కిలపర్తి వెంకటరావు, దాసరి అప్పన్న, కృష్ణమోహన్, ముప్పిడి రమేష్, దొడ్ల బాలాజీ, పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## బిజెపి ఆధ్వర్యంలో వైద్య శిబిరం



**జంగారెడ్డిగూడెం,మేజర్‌న్యూస్:** జంగారెడ్డిగూడెం పట్టణ బిజెపి ఆధ్వర్యంలో పట్టణ అధ్యక్షులు తాటికొండ సుధాకర్,ప్రధాన కార్యదర్శి సునీల్ దత్త సాహు ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక పాత బస్టాండ్ లో ఉన్న గోదావరి డయాగ్నొస్టిక్ రాజమండ్రి రాయల్ హాస్పిటల్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శివ ఆధ్వర్యంలో మెడికల్ క్యాంప్ జరిగింది. ఈక్యాంప్‌ను బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు బొల్లిన నిర్మల కిషోర్ ప్రారంభించారు.జిల్లా ఉపాధ్యక్షులు వేమూరి శ్రీనివాస్,పూర్వ అధ్యక్షులు కొప్పాక శ్రీనివాస్,సీనియర్ నాయకులు అర్జుల మురళి,ఎంఎస్ రామారావు (ఎమ్మెస్సార్) వైద్య పరీక్ష విభాగాలను ప్రారంభించారు. మొదటగా ఈరోజు గుర్రం జాషువా జయంతి సందర్భంగా వారికి పుష్పాంజలి ఘటించి కార్యక్రమాలు ప్రారంభించారు. కొత్తగా 10 మంది పార్టీలో చేరినందున వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పలువురు బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## చండీ మాతగా దర్శనం ఇచ్చిన విశాలాక్షి అమ్మవారు



**టి.నర్సాపురం,మేజర్ న్యూస్:** శ్రీ అన్నపూర్ణ విశాలాక్షి సమేత కాశీ విశ్వేశ్వర స్వామి వారి దివ్య క్షేత్రంలో ఆదివారం దేవీ నవరాత్రులు మహెూత్సవంలో భాగంగా ఏడవ రోజు విశాలాక్షి అమ్మవారు చండి మాతగా దర్శనం ఇచ్చారు. సాయంకాల సమయంలో కాశీ విశ్వేశ్వర లలిత భజన బృందం వారిచే లలితా పారాయణం నిర్వహించారు.ఆదివారం కావటంతో అధిక సంఖ్యలో భక్తులు హాజరై అమ్మవారిని దర్శించుకున్నారు. వచ్చిన భక్తులకు ఆలయ అర్చకులు సాయి రవీంద్ర శర్మ తీర్థప్రసాదాలు అందజేశారు.

# వైద్య శిబిరాలతో అన్ని వర్గాల ప్రజలకు ఉపయోగం



**కొయ్యలగూడెం రూరల్,మేజర్‌న్యూస్ :** కె9 ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వైద్య శిబిరాన్ని గ్రామ ంలోని మహిళలు,వృద్ధులు ,చిన్నారులు అదేవిధంగా అన్ని వర్గాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని రామానుజపురం సర్పంచ్ అడపా నాగలక్ష్మి అన్నారు. ఈ సందర్భంగా ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించి ఆమె మాట్లాడారు. బిపి ,షుగర్ ,గుండె జబ్బులు,వంటి వ్యాధులపై నిర్లక్ష్యం చూపకుండా శిబిరం లో అందించే అన్ని రకాల ఉచిత పరీక్షలను చేయించుకోవాలని శిబిరం వద్ద మందులు కూడా ఉచితంగా ఇస్తున్నారని అత్యవసరమైన సర్జరీలు హాస్పటల్ వద్ద నిర్వహిస్తారని తెలిపారు. డాక్టర్లు చెప్పిన సూచనలను, సలహాలను ,క్రమం తప్పకుండా పాటించి మెరుగైన ఆరోగ్యాన్ని పొందవచ్చునని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో కె 9 అధ్యక్షులు తొమ్మిదేళ్ల శ్రీనివాస్, కార్యదర్శి శీలం కృష్ణ, ట్రెజరర్ సి. మోహన్, టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు పారేపల్లి నరేష్ , వేదాంతపురం గ్రామపంచాయతీ సర్పంచ్ జి.టి.ఎస్ .రాజు ,పరిమి రాంబాబు, సొసైటీ అధ్యక్షులు కోనే శ్రీను,( వీఆర్వో )అడపా రాంబాబు ,వేదంతపురం,రామానుజాపురం గ్రామ ప్రజలు ప్రతినిధులు పాల్గొన్నారు.

# గొప్ప మానవతావాది కవికోకిల గుర్రం జాషువా





ఏలూరు,మేజర్ న్యూస్ : జిల్లా భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో కవికోకిల, పద్మ భూషణ్, కళా ప్రపూర్ణ, నవయుగ కవి చక్రవర్తి గుర్రం జాషువా జయంతి ఉత్సవాన్ని బిజెపి జిల్లా అధ్యక్షులు చౌటపల్లి విక్రమ్ కిషోర్ అధ్యక్షతన తంగేళ్లమూడి ఇజ్రాయెల్ పేట లోని బాబు జగ్జీవన్ రామ్ కమ్యూనిటీ హాలు నందు జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా ఆదోని శాసనసభ్యులు పి వి పార్థసారథి, విశిష్ట అతిథిగా శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణయ్య, బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు గారపాటి సీతారామాంజనేయ చౌదరి, ఏపీఎస్ఆర్టీసీ విజయవాడ రీజియన్ చైర్మన్ రెడ్డి అప్పలనాయుడు హాజరై ముందుగా గుర్రం జాషువా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం గుర్రం జాషువా జీవిత విశేషాలను ముఖ్య వక్త డా.లంక వెంకటేశ్వర్లు తెలియచేసారు. ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర పోరాటం లో తన వంతు కృషి చేసారని, జాషువ గొప్ప మానవతావాది అని తెలియచేసారు. గారపాటి సీతారామాంజనేయ చౌదరి మాట్లాడుతూ జాషువా తన కలం ద్వారా సమాజంలో అసమానతలు రూపుమాపేందుకు కృషి చేశారన్నారు.

ఎమ్మెల్యే పి వి పార్థసారధి మాట్లాడుతూ జాషువా జయంతి ని బిజెపి ప్రతిష్టత్మకంగా తీసుకొని రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తుందని అన్నారు. వినుకొండ లో పుట్టి ప్రపంచానికి జ్ఞానాన్ని అందించారని, విలక్షణమైన వ్యక్తిత్వం కలవారని ఆయన నాటకాలు చూస్తేనే తెలుస్తుందని అన్నారు, కన్యకా పరమేశ్వరి, రుక్మిణి కళ్యాణం, దావీదు చరిత్ర, క్రీస్తు జననం, వీరబాయి వంటి నాటకాలు రచించారని అన్నారు. దళితునిగా జన్మించి అంటరాని తనం, అణచివేత మరియు అసమానతల మీద తన కలంతో అలుపెరుగనిపోరాటం చేసారని అన్నారు. శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణయ్య మాట్లాడుతూ కలానికి కులం ఉండదని, మట్టిలో మాణిక్యం లాంటి వారని, శాసనమండలి సభ్యునిగా కూడా పనిచేసారని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎఎంసి వైస్ చైర్మన్ వాణి భాస్కర్ ,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శరణాల మాలతీ రాణి,కొరళ్ళ జ్యోతి సుధాకర్ కృష్ణ, జిల్లా ప్రధాన కార్యదర్శులు నగరపాటి సత్యనారాయణ, గాది రాంబాబు, దుర్గా నివాస్,రవికుమార్, జూంజు మోసెస్, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నేడు కలెక్టరేట్‌లో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ

**– మీ కోసం కాల్ సెంటర్**
**1100 సేవలను వినియోగించుకోండి**



భీమవరం,మేజర్ న్యూస్ : ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ఇప్పటికే ప్రారంభించిన మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి పిలుపునిచ్చారు. అర్జీదారులు దాఖలు చేసిన తమ అర్జీలు ఇప్పటికీ పరిష్కారం కాకపోయినా, లేదా తమ ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నంబర్‌కు కాల్ చేయవచ్చునన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించి వాటిని పరిష్కరించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థను ఈ నెల 29న సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. అర్జీదారులు అర్జీలు నమోదు చేసుకోవడానికి మీ కోసం వెబ్సైట్ నందు అర్జీలు నమోదు చేసుకోవచ్చును. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ అర్జీల స్వీకరణ కార్యక్రమాన్ని జిల్లా కేంద్రంతో పాటు డివిజన్,మండల,మున్సిపల్ స్థాయిలో కూడా నిర్వహిస్తామన్నారు.

అర్జీదారులు ఈ విషయాన్ని గమనించి తమ ఫిర్యాదులను సమీపంలోని డివిజన్, మండల కార్యాలయాలు లేదా మున్సిపల్ కార్యాలయాలలో కూడా సమర్పించుకోవచ్చునన్నారు. ప్రజలు ఈ విషయాన్ని గుర్తించి ఈ అవకాశాన్ని సద్వినియోగంచేసుకోవాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

# ఎర్రాప్రగడ కు కె.వి.ఎస్.సాహిత్య ప్రతిభా పురస్కారం





ఏలూరు,మేజర్ న్యూస్ : స్థానిక సాహిత్య మండలి శ్రీ పుల్లాబోట్ల శ్రీరామ మూర్తి ప్రాంగణములో నిర్వహించిన దసరా సాహిత్యోత్సవ కార్యక్రమము లో 2025 సంవత్సరమునకు గాను కళారత్న కె.వి.సత్యనారాయణ సాహిత్య పురస్కారం ను సుప్ర సిద్ధ సాహితీ వేత్త,పత్రికా రచయిత,వక్త,రచనా రాజా హంస ఎర్రాప్రగడ రామకృష్ణ కి అందజేసారు.సభకు అధ్యక్షత వహించిన కళారత్న కె.వి. సత్యనారాయణ మాట్లాడుతూ రామకృష్ణ గత 18 సంవత్సరాలుగా ప్రముఖ దిన పత్రిక ఈనాడు లో ఆదివారం సాహిత్య సంపాదకీయం రాస్తున్నారని,అలాగే రెండు దశాబ్దాలుగా అంతర్యామి ఆధ్యాత్మిక వ్యాసాలు, ఎన్నో శీర్షికలు నిర్వహిస్తున్నారని తెలిపారు.సింగపూర్ ,అమెరికా వంటి దేశాలలో కుడా వీరు సా హిత్య ప్రసంగాలు,ప్రవచనాలు చేశారు గోదావరి గల గలలు,చీకట్లోంచి వెలుగు లోకి,చెంగల్వ పూదండ, కావ్య ప్రభందాలలో ఆధ్యాత్మిక కధలు వంటి రచనలు చేశారని,ఈ రోజు కె.వి.ఎస్.ట్రస్ట్ మరియు సాహిత్య మండలి సంయుక్త ఆధ్వర్యములో వారికి సాహిత్య పురస్కారం అందజేయడం చాల సంతోషంగా ఉందని తెలిపారు. అనంతరం నవయుగ కవి చక్రవర్తి గుర్రం జాషువా 130వ జయంతిని పురస్కరించు కొని పశ్చిమ గోదావరి జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు,విశ్రాంత జిల్లా రిజిస్ట్రార్ డాక్టర్ లంకా వెంకటేశ్వర్లు జాషువా రచనలు,వారి రచనా శైలి గురించి ప్రసంగించారు. సాహిత్య మండలి ప్రధాన కార్య దర్శి పురూరుషోత్తమ రావు మాట్లాడుతు గత 15 సంవత్సరముల నుండి కె.వి. సత్యనారాయణ వారి ట్రస్ట్ ద్వారా ఎందరొ గొప్ప వ్యక్తులకు వారి పేరున పురస్కారంలు ఇవ్వటం చాల ప్రశంస నీయమని అన్నారు సంస్థ అభివృద్ధి కై తీసుకుంటున్న చర్యల గురించి తెలుపుతూ దాతల సహాయం కొరకు అభ్యర్ధించిరి. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారిచే నిర్వహించిన ఉగాది పురస్కార సభలో కళారత్న అవార్డు పొందిన ఏలూరుకి చెందిన నాట్యమయూరి పార్వతీ రామచంద్రన్‌కి,ఉగాధి పురస్కారాలు అందుకున్న దువ్వి రామారావు ని సత్కరించారు. గరికపాటి కాళిదాసు,పెద్దపాటి రామకృష్ణ మొదలగు ప్రభుతులు ప్రసంగించారు.

# జీఎస్టీ తగ్గింపుతో పేదలకు ఊరట

**– ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ**



తణుకు,మేజర్ న్యూస్ : జీఎస్టీ తగ్గింపుతో ప్రతి కుటుంబానికి ఇకపై ప్రతినెలా ఆదాయం ఆదా అవుతుందని తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ అన్నారు.ఆదివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. జీఎస్టీ 2.0 కింద నరేంద్రమోదీ ప్రజలకు కలిగే లబ్ధిపై ప్రజలు అవగాహన పెంచుకోవాలన్నారు. నిత్యావసర వస్తువులపై 18 నుంచి 5 శాతానికి తగ్గించడం లేదా మినహాయించడం ద్వారా పేదలకు మేలు జరుగుతుందన్నారు. ప్రజలు వినియోగించే నిత్యావసర సరుకులపై జీఎస్టీ తగ్గింపుతో ప్రతి కుటుంబానికి లబ్ధి చేకూరుతోందని అన్నారు. వ్యవసాయ, అనుబంధ రంగాలకు చెందిన వస్తువులపై విద్యా, పారిశ్రామిక సంబంధమైన వస్తువులు, ద్విచక్ర, కార్లు వంటి వాహనాలపై జీఎస్టీ తగ్గడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని చెప్పారు. మరోవైపు నిత్యావసర వస్తువులు పుస్తకాలు, స్టేషనరీ, ఔషధాలు, ఆరోగ్యబీమా ప్రీమియం వంటి వాటిపై జీఎస్టీ తగ్గించడంతో మధ్యతరగతి ప్రజలకు ఊరట కలుగుతోందన్నారు.

# గ్రామ స్థాయి నుండి ప్రజలకు చట్టాలపై అవగాహన : సీఐ రాజశేఖర్



పెదపాడు,మేజర్ న్యూస్ : పెదపాడు మండలం గుడిపాడు గ్రామంలో ఆదివారం రాత్రి గ్రామ ప్రజలకు చట్టాలపై అవగాహన కల్పించేందుకు ప్రత్యేక అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో పెదవేగి సీఐ రాజశేఖర్ పాల్గొని ప్రజలతో మమేకమై అనేక విషయాలను వారితో పంచుకున్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళల రక్షణకు సంబంధించిన చట్టాలు ఫోక్సో చట్టాలు పై ఆయన వారికి అవగాహన కల్పించారు సైబర్ నేరాల నుండి రక్షణ పొందడం ఎలా అన్యాయంపై కూడా వారికి అవగాహన కల్పించారు డ్రగ్స్ వినియోగించడం వల్ల వచ్చే నష్టాలు వాటి ద్వారా వాటి శిక్షలు పై అవగాహన కల్పించారు. గ్రామస్థాయి ప్రజలు కచ్చితంగా చట్టాలపై అవగాహన కలిగి ఉంటే వారు మెరుగైన సమాజం నిర్మాణంలో భాగస్వాములు అవుతారని ఆయన అన్నారు. గుడిపాడు సమీపంలో ఎక్కువ చేపల చెరువులు ఉండడంతో దానిద్వారా అనేకమంది జీవనోపాధి పొందుతున్నారని ఆయన అన్నారు రైతులు పర్యావరణానికి హాని చేసే విధంగా కోడి వ్యర్థాలను చేపల చెరువులో వినియోగిస్తున్నారని అటువంటి వారి వివరాలను తెలియజేస్తే సమాజానికి హితులు అవుతారని ఆయన అన్నారు.

# అక్రమంగా ఆవులను తరలిస్తున్న వాహనం పోలీసులకు అప్పగింత



ఏలూరు,మేజర్ న్యూస్ : అక్రమంగా ఆవులను తరలిస్తున్న కంటైనర్ వాహనాన్ని హిందూ సంఘాల ఐక్య కార్యాచరణ సమితి ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి ఏలూరు జాతీయ రహదారిలో పట్టుకున్నారు. ఆశ్రమం రోడ్డులోని పాలగూడెం వంతెన వద్ద ఈ కంటైనర్ను ఆపి హిందూ సంఘాల ఐక్య కార్యాచరణ సమితి సభ్యులు తనిఖీచేయగా వారు ఆవులను గుర్తించారు. జేహెచ్ 24 ఎం 2099 కలిగిన కంటైనర్లు పోలీస్ స్టేషన్‌కు అప్పగించామని వారు తెలిపారు.

# వాసవి మాతకు ప్రత్యేక పూజలు





**– పాల్గొన్న ఐవిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కోన శ్రీనివాస్ దంపతులు**

**తాడేపల్లిగూడెం,మేజర్ న్యూస్ :** తాడేపల్లిగూడెం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి పంచాయతన క్షేత్రంలో వాసవి మాతకు ప్రత్యేక పూజలు నిర్వహించిన ఐవిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కోన శ్రీనివాస్ దంపతులు. ఆలయ కమిటీ వారు పూర్ణకుంభంతో స్వాగతం పలికి అమ్మవారి దర్శనం పూజాది క్రతువులు ఆలయ పురోహితుల సమక్షంలో నిర్వహించారు. ఐవిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులుగా ఎన్నికైన కోనా శ్రీనివాసుని ఆర్యవైశ్య ప్రముఖులు అభినందించారు.

ఈకార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు మారం వెంకటేశ్వరరావు, ఉత్సవ కమిటీ అధ్యక్షులు వబిలిశెట్టి నటరాజ్, అధ్యక్షుడు కొర్లేపర రాము, కార్యదర్శి సుందరం, కోశాధికారి రమేష్, ఆలయ కార్యదర్శి చిన్న, సత్యనారాయణ, వాసవి పెయింట్స్ పెనుగొండ శ్రీనివాస్ మండవల్లి చెన్నా నాగేంద్ర రావు,పులవర్తి పవన్,మల్లికార్జున్‌రావు,పలువురు ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు.

## ఇమ్మడి సిల్వర్ జ్యువెల్లరీని ప్రారంభించిన ఎమ్మెల్యే అంజిబాబు



**భీమవరం,మేజర్ న్యూస్ :** అభివృద్ధి చెందుతున్న భీమవరం పట్టణానికి కార్పొరేట్ సంస్థలు తరలి వస్తున్నాయని ,ఇమ్మడి సిల్వర్ జ్యువెల్లరీను పట్టణంలో ప్రారంభించు కోవడం శుభ పరిణామమని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు అన్నారు. జెపి రోడ్డులో ఇమ్మడి సిల్వర్ జ్యువెల్లరీ 15వ బ్రాంచ్ ను ఆదివారం ఎమ్మెల్యే అంజిబాబును జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.

హైదరాబాద్లో ప్రారంభమైన ఇమ్మడి సిల్వర్ జ్యువెల్లరీ, కేవలం నాలుగేళ్లలోనే ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల్లో తన ప్రత్యేక గుర్తింపును సాధించి ఇప్పుడు భీమవరం లో 15వ బ్రాంచ్ ను ఏర్పాటు చేసుకుందన్నారు. వ్యవస్థాపకులు, చైర్మన్ ఇమ్మడి రమేష్, సిఇఒ ఇమ్మడి సునీత మాట్లాడుతూ బంగారం లాంటి శోభతో కూడిన వెండి ఆభరణాలు అందించడమే మా లక్ష్యమని అన్నారు. ,హైదరాబాద్ నుంచి ప్రారంభమైన ఈ ప్రయాణం అమెరికా, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక వరకు విస్తరించిందని, విశాఖపట్నం, బెంగళూరు బ్రాంచ్‌లుఇటీవలే విజయవంతంగా ప్రారంభమయ్యాయని, ఇప్పుడు భీమవరంలో 15వ బ్రాంచ్‌ను ప్రారంభించు కున్నామన్నారు. ఈకార్యక్రమంలో శత చిత్రాల నిర్మాత తుమ్మలపల్లి రామ సత్యనారాయణ, డైరెక్టర్లు ఇమ్మడి రాజేష్, మౌనిక, ఇమ్మడి రాకేష్, జబిల్లి, ఇమ్మడి రమ్య కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు వీర మహిళలు, తెలుగు మహిళలు పాల్గొన్నారు.

## 23 సంవత్సరాల తర్వాత పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**జీలుగుమిల్లి,మేజర్‌న్యూస్ :** జీలుగుమిల్లి హైస్కూల్లో 2001– 2002 పదవ తరగతి పూర్తి చేసిన విద్యార్థులు నేటికీ 23 సంవత్సరాల తర్వాత ఆదివారం వారు చదివిన పాఠశాలలో విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం నిర్వహించారు. అప్పటి రోజులలో విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను సన్మానించి వారి నుండి ఆశీర్వాదాలు తీసుకున్నారు. ఈసందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ 23 సంవత్సరాల తర్వాత ఉపాధ్యాయులం దరినీ ఒకచోట కలవడం అలాగే విద్యార్థిని విద్యార్థులు కూడా అందరూ ఒకచోట చేరి ఇలా కార్యక్రమం నిర్వహించడం ఎంతో ఆనందంగా ఉందని తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఎక్కడెక్కడో ఉద్యోగరీత్యా సెటిల్ అయినా స్నేహితులందరూ ఈరోజు కలుసుకొని ఆప్యాయంగా ఒకరినొకరు పలకరించుకోవడం మరి పురాని రోజుగా వర్ణించారు. ఈ కార్యక్రమం ఇంత ఆనందంగా జరగడానికి ముందుండి నడిపించిన ఉలవల ఆంజనేయస్వామినీ తోటి స్నేహితులు అందరూ అభినందించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# రికార్డుల నుండి తొలగిస్తే సరిపోదు – కామినేని క్షమాపణ చెప్పాలి



**– మేధావుల ఫోరం రాష్ట్ర కార్యదర్శి సిఏ బివి రావు డిమాండ్**

**కైకలూరు,మేజర్‌న్యూస్ :** వైసీపీ రాష్ట్ర కార్యదర్శి, మేధావుల ఫోరం. నాయకులు సిఎ బివి రావు మాట్లాడుతూ అసెంబ్లీ సాక్షిగా జగన్ మీద అబద్ధపు ఆరోపణలు చేశారని, ఈ విషయంపై చిరంజీవి స్పందించి ఇవన్నీ తప్పుడు ఆరోపణలని ఒక ప్రకటన కూడా చేశారన్నారు. అంతే కాకుండా ఆర్. నారాయణ మూర్తి జగన్ మీద చేసిన తప్పుడు ఆరోపణలను ఖండించారు. జగన్‌పై వ్యాఖ్యలను రికార్డుల నుండి తొలగించాలని కైకలూరు ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ కోరితే సరిపోదని, జగన్‌కి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలోని గత ప్రభుత్వం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో 17 వైద్య కళాశాలల ఏర్పాటు పూర్తయి.

విద్యార్థులు చేరి వైద్య విద్య కొనసాగుతున్న పరిస్థితులలో కొన్ని ప్రైవేటీకరించే నిర్ణయం చంద్రబాబు ప్రభుత్వం తీసుకుందన్నారు. ఈ విషయంపై వైయస్సార్ పార్టీ పెద్ద ఎత్తున ఆందోళనకు దిగటం ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత కనబడటంతో ఆ సమస్య నుంచి అందరి దృష్టిని మళ్లించేందుకు కామినేని శ్రీనివాస్, బాలకృష్ణను రంగ ప్రవేశం చేయించారని బివిరావు ఆరోపించారు.

## రూ.1కోటి 40లక్షలు తో ధనలక్ష్మి అమ్మవారి అలంకరణ



**పాలకొల్లు, మేజర్ న్యూస్:** స్థానిక శ్రీ ఆర్యవైశ్య కళ్యాణ మండపం నందు దేవి శరన్నవరాత్రి మహోత్సవాలలో భాగంగా ఆదివారం అమ్మవారిని ధనలక్ష్మి అవతారం లోఅలంకరించారు, రూ కోటి 40లక్షల రూపాయలతో 500,200,100 రూపాయల నోట్లతో మండపంఅంతా అలంకరించారు, అనేకమంది భక్తులు అమ్మవారిని దర్శించుకుని భక్తిశ్రద్ధలతో పూజించారు, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు రేపాక ప్రవీణ్ భాను కమిటీ సభ్యులు దగ్గరుండి వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు,

## శాఖ గ్రంథాలయంలో గుర్రం జాషువా జయంతి



**నర్సాపురం,మేజర్ న్యూస్ :** ప్రథమ శ్రేణి శాఖా గ్రంథాలయంలో తెలుగు కవి కోకిల ,నవయుగ కవి చక్రవర్తి గుర్రం జాషువా జయంతి ఆదివారం వేడుకలు ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాషువా చిత్రపటానికిరిటైర్డ్ తెలుగు పండిట్ కృష్ణ వేణి పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జాషువా 1895 సెప్టెంబర్28 వ తేదీ న వినుకొండలో జన్మించారని,గుంటూరు సీమ నుండి మాతృభాషకు చెందిన తెలుగు నాడు నుండి అంచలంచెలుగా ఎదిగి భారతీయుడుగా తన జాతీయతను స్థిరపరచుకున్నాడన్నారు. మహిళా పక్షపాతి స్త్రీ జనోధరణకు తపిస్తూ కవిత్వం చెప్పారని,కవి కోకిల జాషువా కు దేశభక్తి, స్వయంవరం కొత్త లోకం, క్రీస్తు చరిత్ర, ముసాఫరులు,నా కథ,గబ్బిలం,ఫిరదోసిమొదలగు రచనలు చేశారన్నారు. జాషువా పద్మభూషణ్ అవార్డు గ్రహీత విశ్వనరుడు అని వర్ణించారు. అనంతరం జాషువా రచించిన పద్యాలు పై పోటీలు నిర్వహించారు. ఈ పోటీలో ప్రథమ బహుమతి అడబాల హర్షిత163 పద్యాలు,ద్వితీయ బహుమతి సవరం హోత్రీ చందన, తృతీయ బహుమతి కనుమూరి అగస్త్యలు అందుకున్నారు. ఈ కార్యక్రమంలోసుధీర్ మోహన్, కృష్ణానందం, అడబాల శ్రీరామ్, జీవన్ కుమార్ విద్యార్థులు పిల్లలు తల్లిదండ్రులు గ్రంథాలయ పాఠకులు తదితరులు పాల్గొన్నారు.

## వైసిపి సోషల్ మీడియా వింగ్‌కు టీం లీడర్లు



**జంగారెడ్డిగూడెం ,మేజర్‌న్యూస్ :** రాష్ట్ర వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ చింతలపూడి నియోజకవర్గంలోని జంగారెడ్డిగూడెం మండలంలోని 20గ్రామాలకు వైయస్సార్సీపి సోషల్ మీడియా వింగ్‌కు టీం లీడర్లను నియమించింది. రామిశెట్టి శివాజీ (అక్కంపేట),కట్టూరి రాజు (అమ్మపాలెం),నున్నబోయిన లక్ష్మణ స్వామి (ఎ.పోలవరం) భాదావతు వెంకటేశ్వరరావు (చక్రదేవరపల్లి),షేక్ ఫఫీ (దేవులపల్లి),కొయ్య మనోజ్ రెడ్డి (గుర్వాయిగూడెం), దగ్గు శ్రీను (కేతవరం),నులకాని దిలీప్ (వేగవరం),పిల్లి ప్రసాద్ (మైసన్నగూడెం),దగాని శ్రీ రామకృష్ణ (నిమ్మలగుడెం),బేతాళ ఏసు రత్నం (శ్రీనివాసపురం),అల్లాడి కిషోర్ బాబు (తాడువాయి),ఇంజమూరి రాజు (పేరంపేట),మానుకొండ దావీద్‌రాజు (తిరుమలపురం),చిక్కాల సాయి కుమార్ (టెక్కిన వారిగూడెం),శీలం పవన్ కళ్యాణ్ (పుట్లగట్ల గూడెం), కనికెళ్ళ రవితేజ (నాగులగూడెం) లను నియమించారు. వీరిని ఆదివారం పలువురు వైసీపీ నాయకులు అభినందనలు తెలిపారు.